జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 16 | జులై | 2026 ◆ పేజీలు : 5



## యాతాలకుంట టన్నెల్ ను పరిశీలించిన కలెక్టర్

- ఉపముఖ్యమంత్రి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**సత్తుపల్లి జూలై15(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గురువారం పర్యటన సీతారామ ప్రాజెక్ట్ యాతాల కుంటలు ఉండటంతో, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లు కలిసి సీతా రామ ప్రాజెక్ట్ టన్నెల్ పనులను పరిశీలించారు. అనంతరం హెలిప్యాడ్ ను పరిశీలించారు. డిప్యూటీ సీఎం మధ్యాహ్నం 12:15 నిమిషాలకు యాతాలకుంట చేరుకుంటారని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

## పల్లెల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- మధిర, ఎర్రుపాలెం మండలాల్లో రూ.60 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు



**మధిర /ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** గ్రామాల అభివృద్ధినే లక్ష్యంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల రాకపోకల ఇబ్బందులను శాశ్వతంగా తొలగించే లక్ష్యంతో, మధిర మరియు ఎర్రుపాలెం మండలాల్లో ఎంపీ లాడ్స్ నిధులు రూ.60 లక్షలతో నూతనంగా నిర్మించిన మొత్తం 14 సీసీ రోడ్లను బుధవారం ఆయన ప్రారంభించారు. మధిర మండలం మాటూరు నుంచి ఆరంభమై ఎర్రుపాలెం రేమిడిచర్లలో ముగిసే.. మధిర మండలం మాటూరు గ్రామం నుండి ప్రారంభమైన ఈ పర్యటన, ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం, ఇనగాలి, తక్కెళ్లపాడు, బనిగండ్లపాడు, మీనవోలు, ఎర్రుపాలెం మండల కేంద్రం మరియు రేమిడిచర్ల గ్రామాల్లో కొనసాగింది. వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు ఎంపీ శ్రీకారం చుట్టారు. తక్కెళ్ళపాడు గ్రామంలో ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నానన్నారు. నేడు ప్రారంభించిన ఈ రోడ్లు గ్రామాల్లోని

మిగతా 2 లో...



## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- అంజనపురం పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం కు సిద్ధం చేయాలి
- తరలివచ్చే రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి చర్యలు చేపట్టాలి
- ముఖ్యమంత్రి ప్రారంభించే కొణిజర్ల మండలంలోని గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల మండలం అంజనపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ ప్రాంగణం, సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధులకు పలు సూచనలు

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, పనిచేసి ప్రతి ఏర్పాటును ముందస్తుగా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైతులు, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.సభా ప్రాంగణంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను శాస్త్రీయంగా

మిగతా 2 లో...

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్ ) కార్యక్రమాన్ని పారదర్శకంగా, గడువు లోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అర్హులైన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ తుది ఓటరు జాబితాలో స్థానం కల్పించడమే లక్ష్యం
- వంద శాతం డిజిటలైజేషన్ కోసం ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలి
- మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు నోటీసులు అందిన వెంటనే అవసరమైన పత్రాలు సమర్పించాలి
- అవసరమైన ధృవీకరణ పత్రాల కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు చేస్తే వెంటనే జారీ చేస్తాం
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్ ) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం



మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో

మిగతా 2 లో...

## ఓటర్ల జాబితా అత్యంత కీలకం

- ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు
- బోనకల్ లో "సర్" కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి, లింగాల
- ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఇచ్చిన రాజ్యాంగ హక్కు
- జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



2 లో...

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

రూపొందించాలని,వీఐపీలు,ప్రజాప్రతినిధులు, రైతులు, మ హిళ లు, మీడియా ప్రతినిధులు,ప్రజల కోసం ప్రత్యేక మార్గాలు, ప్రత్యేక కూర్చునే ఏర్పాట్లు చేయాలని తెలిపారు.బ్యారికేడింగ్, సూచిక బోర్డులు, తగినంత వెలుతురు,తాగునీటి సదుపాయం,తాత్కాలిక మరుగుదొడ్లు,పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సూచించారు.భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు శాఖకు సూచిస్తూ,ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా బహుస్థాయి భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. సభా ప్రాంగణం,హెలిప్యాడ్, వీఐపీ మార్గాలు,పార్కింగ్ ప్రాంతాలు,ప్రజల రాకపోకలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.హెలిప్యాడ్ నుండి సభా ప్రాంగణం వరకు ప్రయాణ మార్గాలను ముందుగానే



పూర్తిస్థాయిలో పరిశీలించి,రహదారుల మరమ్మతులు, శుభ్రత, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పూర్తి చేయాలని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసి, ప్రజలకు ముందస్తుగా సమాచారం అందజేయాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంబులెన్సులు,వైద్య బృందాలు,అత్యవసర చికిత్సా కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక శాఖ ఫైర్ టెండర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ శాఖ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వ్యర్థాల తొలగింపు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం రాష్ట్రంలో పామాయిల్ సాగు అభివృద్ధికి ప్రోత్సాహకరంగా నిలుస్తుందని ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మార్కెటింగ్,ప్రాసెసింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు.అందుకు తగిన విధంగా రైతుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.సభా ప్రాంగణంలోని ప్రతి విభాగాన్ని సంబంధిత శాఖల అధికారులు స్వయంగా పరిశీలించి, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడంలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించి, అప్పగించిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, ఆర్ అండ్ బీ,పంచాయతీరాజ్,రెవెన్యూ,విద్యుత్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, రవాణాముని్సిపల్, వ్యవసాయ, ఉద్యాన, పరిశ్రమల శాఖల అధికారులు,గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి...)

ప్రజల రాకపోకలకు ఇబ్బందులను తొలగిస్తాయని చెప్పారు.ఎంపీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తన పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి మధిర రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు చావా రామకృష్ణ సొసైటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి, అంకిరెడ్డి, సర్పంచులు వేమిరెడ్డి పరమేశ్వరి ముక్కర రామకృష్ణారెడ్డి, గొల్లమందల అనసూయమ్మ కోట కన్నమ్మ, నంద్రు అశ్విని, బలుసుపాటి జయరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి అనుమోలుకృష్ణారావు శ్రీనివాసరెడ్డి మొగిలి అప్పారావు మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుదేటి బాబురావు యూత్ నాయకులు కొత్తపల్లి ప్రశాంత్, కూరపాటి రమేష్ కూరపాటి వరుణ్ క్లస్టర్ ఇంచార్జ్ కడియాల శ్రీనివాసరావు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్ ) కార్యక్రమాన్ని పారదర్శకంగా, గడువు లోగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్.కార్యక్రమం లో భాగంగా బీఎల్వోలు జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 24 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేసి, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 28 నాటికి వాటిని పరిష్కరించి అక్టో బర్ 1న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు.జిల్లాలో మొత్తం 1,460 పోలింగ్ స్టేషన్లు, 12,43, 781 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు 8,48,491 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని తెలిపారు. ఇది 68.22 శాతం పురోగతికి సమానమని, ఇంకా 3,95,290 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే డిజిటలైజ్ చేసిన వివరాల్లో సుమారు 72 వేల ఓట్లకు సంబంధించిన అనామలీలుగా గుర్తించామని,వాటిని రానున్న రెండు నెలల్లో విచారణ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు.సుమారు 25 వేల మంది ఓటర్లు కేవలం ఎన్యూమరేషన్ ఫారాలను మాత్రమే సమర్పించి,అవసరమైన వివరాలు నమోదు చేయకపోవడంతో మ్యాపింగ్ జరగలేదని తెలిపారు. అటువంటి వారికి నోటీసులు జారీ చేస్తామని, నోటీసులు అందిన వెంటనే అవసరమైన ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే పరిశీలించి, అర్హులైన పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చుతామని స్పష్టం చేశారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సక్రమంగా జరగని వారి వివరాలపై ఎన్నికల అధికారులు సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీచేస్తారని తెలిపారు. నోటీసులకు నిర్దేశిత సమయంలో స్పందించి అవసరమైన పత్రాలు సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరును తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో చేర్చుతామని అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో 12 రకాల ధ్రువీకరణ పత్రాలను ఆధారాలుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారం అందని ఓటర్లు ఆన్లైన్ ద్వారా కూడా ఫారాన్ని పొందవచ్చని తెలిపారు. ఎవరికైనా ఫారం అందకపోతే వెంటనే సంబంధిత బీఎల్వోను సంప్రదించి ఫారం తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డీసి సదానందం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు,బిజెపి పార్టీ ప్రతినిధులు వి.రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్,మంకెన రమేష్, కె. వెంకట్ రావు, బిఆర్ఎస్వి ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు,ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, సిపిఎం పార్టీ ప్రతినిధి సిహెచ్. వెంకటేశ్వర్లు, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా అత్యంత కీలకం





**బోనకల్, జూలై 15 (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్ జాబితా అత్యంత కీలకమని, ఈ ఓటర్ జాబితా ప్రక్రియ ను విజయవంతం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు అన్నారు. బుధవారం బోనకల్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. బోనకల్‌లోని వీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏలు )తో సమావేశమై కార్యక్రమం పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటర్ల జాబితా అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా ఇంటింటికీ వెళ్లి పూర్తి వివరాలు సేకరించాలని, అర్హుల పేర్లు నమోదు చేయడం, అనర్హుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించడం అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఓటర్ల జాబితా సక్రమంగా ఉండటం వల్ల ఎన్నికల ప్రక్రియ మరింత విశ్వసనీయంగా సాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొంటున్న బీఎల్ఓలు, బీఎల్ఏలు ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా పరిశీలించాలని సూచించారు. ప్రజలు కూడా ఈ ప్రత్యేక పునర్విమర్శ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ... ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. ప్రత్యేక పునర్విమర్శ కార్యక్రమంలో అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించి ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ... ఓటు హక్కు ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని, అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ఓటర్ల జాబితాను మరింత పకడ్బందీగా రూపొందించేందుకు సహకరించాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్రరావుకు బోనకల్ మాజీ జడ్పిటిసి బానోతు కొండ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పారా ప్రసాద్, మోదుగుల నాగేశ్వరావు, బంధం నాగేశ్వరావు, ఇటుకల శ్రీను, వేమూరి ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, షేక్ బాజీ, మరీదు శేషు, జరపలా శివకృష్ణ, తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖులు

**మధిర ప్రజాజ్యోతి** మధిర మండలం పరిధిలోని మాటూరుపేట బుధవారం మధిర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి టీ బ్రేక్ నిమిత్తం జిల్లా సీనియర్ నాయకులు మాదాల రామారావు ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా గడిపారు. గ్రామంలోని రాజకీయ, అభివృద్ధి అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మాటూరుపేట గ్రామ సర్పంచ్ చిలువేరు పూర్ణమ్మబుచ్చిరామయ్య, నాగవరపాడు సర్పంచ్ భీమనబోయిన ఈశ్వరమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు ఎంపీ రఘురామ్ రెడ్డి ని మాదాల కుటుంబం ఘనంగా స్వాగతించింది... మాటూరుపేట గ్రామ అభివృద్ధికి కేంద్రం నుండి పూర్తి సహకారం అందిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# టిడబ్ల్యూ జేఎఫ్ సంఘాన్ని చీల్చే ప్రయత్నాలు ఫలించవు జర్నలిస్టుల విశ్వాసమే టిడబ్ల్యూ జేఎఫ్ బలం

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ గత 16 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక ఉద్యమ సంఘం. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల కోసం ఎన్నో ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లింది. ఐఅండ్ పీఆర్ కార్యాలయం ముట్టడి, ఛలో అసెంబ్లీ, సచివాలయం ముట్టడి–అరెస్టులు, కలెక్టరేట్ల వద్ద నిరసనలు వంటి ఆందోళన కార్యక్రమాలు ఇటీవల చేపట్టి ఇప్పుడు 27న"ఛలో పార్లమెంట్"కార్యక్రమం చేపట్టబోతుంది. ఈ ఉద్యమాలన్నీ కూడా పోరాట స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలే.అయితే ఇటీవల సంఘం నుంచి క్రమశిక్షణా చర్యల నేపథ్యంలో బహిష్కరణకు గురైన కొందరు వ్యక్తులు,తమ ఉనికిని చాటుకునేందుకు టిడబ్ల్యూజేఎఫ్ చేపట్టిన కార్యక్రమాలనే అనుకరిస్తూ జర్నలిస్టుల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేయడం బాధాకరం. సంఘం పేరును పోలిన పేర్లతో, అదే తరహా కార్యక్రమాలను ప్రకటించడం ద్వారా జర్నలిస్టులను గందరగోళానికి గురిచేయడం సరైన



విధానం కాదు.ఎవరైనా కొత్త సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం వారి హక్కు. తమ సిద్ధాంతాలతో, తమ కార్యాచరణతో జర్నలిస్టుల మద్దతు సంపాదించుకోవచ్చు. కానీ గత 16 సంవత్సరాలుగా వేలాది మంది జర్నలిస్టుల విశ్వాసంతో ఎదిగిన టిడబ్ల్యూజేఎఫ్ ను బలహీనపర్చేందుకు లేదా విభజించేందుకు చేసే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అనేది మామిడి సోమయ్య నాయకత్వంలో కొనసాగుతున్న అధికారిక సంఘం. ఈ సంఘం భారతదేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ కు అధికారిక అనుబంధంగా కొనసాగుతోంది. ఈ వాస్తవాన్ని ఎలాంటి తప్పుడు ప్రచారాలు మార్చలేవు.సంఘంలో బాధ్యతలు నిర్వహించిన కొందరు వ్యక్తులు, సంఘం రాజ్యాంగానికి విరుద్ధంగా అధ్యక్షుడి స్థానంలో యాక్టింగ్ ప్రసిడెంట్ ను పెట్టి యాక్టింగ్ చేయడం,వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, సంఘ నిర్ణయాలను ధిక్కరించడం వంటి కారణాలతో క్రమశిక్షణా చర్యలకు గురయ్యారు.అనంతరం అదే వ్యక్తులు సంఘం పేరును ఉపయోగిస్తూ ప్రత్యామ్నాయ కార్యక్రమాలు ప్రకటించడం జర్నలిస్టుల్లో అయోమయాన్ని కలిగించే ప్రయత్నమే తప్ప, జర్నలిస్టుల ప్రయోజనాలకు ఉపయోగపడేది కాదు. టిడబ్ల్యూజేఎఫ్ లో కష్టపడి పనిచేసే ప్రతి జర్నలిస్టుకు తగిన గుర్తింపు లభిస్తుంది.సంఘం కోసం నిజాయితీగా శ్రమించిన వారిని ప్రోత్సహించడం మా సంప్రదాయం. వ్యక్తిగత అభిరుచులు, వర్గపోకడలు లేదా ఏ ఒక్క మీడియా సంస్థకు ప్రాధాన్యం ఇచ్చే విధానం మా సంఘంలో లేదు. సమిష్టి ప్రయోజనాలే మా లక్ష్యం.ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రతినిధులు హాజరుకావడం,సంఘంపై జర్నలిస్టుల విశ్వాసానికి నిదర్శనం. త్వరలో జరగనున్న రాష్ట్ర మహాసభ కూడా అదే ఐక్యతను మరింత బలపరుస్తుంది.కాబట్టి జర్నలిస్టు మిత్రులు ఎలాంటి దుష్ప్రచారాలను నమ్మకుండా,అధికారికంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ గారి పేర్లతో విడుదలయ్యే ప్రకటనలనే అధికారికంగా పరిగణించాలి.సంఘాన్ని చీల్చే ప్రయత్నాలు తాత్కాలికమే. కానీ జర్నలిస్టుల ఐక్యత శాశ్వతం. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జర్నలిస్టుల హక్కుల కోసం గతంలో ఎలా పోరాడిందో, భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో ముందుకు సాగుతుంది.సంఘం ఐక్యతే మా బలం జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే మా ధ్యేయం.

## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి

- కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్



**నేలకొండపల్లి, జూలై 15 ప్రజాజ్యోతి:** ప్రస్తుత వర్షాభావం పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నయ పంటలను సాగు చేసుకోవాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ సూచించారు. మండలం లోని మోటాపురం, మంగ్రాజుపల్లి, చెరువుమాధారం, ముజ్జుగూడెం రైతు వేదికలలో బుధవారం అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఆయన మాట్లాడా రు... ఈ సీజన్ ఎల్ని నో ప్రభావం తీవ్రతం చూపుతుందన్నారు. వరి కాకుండా ఇతర పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. 60 రోజులలో పంట చేతికొచ్చే వాటి ని సాగు చేసుకోవాలన్నారు. పప్పు దినుసుల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తక్కువ కాల పరిమితి పంటలనే రైతులు ఎంచుకోవాలని అన్నారు. పంట కుంటలకు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు. పూర్తిగా వంద శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. వరి తప్పనిసరి అయితే...వారికి సాగునీటి సౌకర్యం ఉన్నప్పటకీ సాగు విస్తీరణం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ, ఆయా క్లస్టర్స్ ఏఈఓ లు, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన పాఠశాల ప్రహరీగోడ

**నేలకొండపల్లి, జూలై 15 ప్రజా జ్యోతి:**మండలం లోని బోదుల బండ ప్రాధమిక పాఠశాల ప్రహరీ గోడ కూలింది. బోదులబండ పాఠశాల కు ఉన్న ప్రహరీ గోడ బుధవారం అకస్మాత్తుగా గోడ కుప్పకూలింది. ఆ సమయంలో విద్యార్థులు లేకపోవటం ప్రమాదం తప్పింది. పాఠశాల కు వెనక భాగం మొత్తం వ్యవసాయ పోలాలు ఉండటంతో ప్రహరీ లేక పోవటంతో విష సర్పాలు వచ్చే



ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కూలిన పాఠశాల ప్రహరీ గోడ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతు నరేందర్, సర్పంచ్ కట్టెకోల నాగార్జున లు సందర్శించారు. విషయం ను మండల విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే నూతనంగా ప్రహరీ గోడ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ కోరారు.

## పోలీస్ డ్యూటీ మీట్ లో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులను అభినంధించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జులై 7 నుండి 9 వరకు వరంగల్ జిల్లా మామునూరు పోలీస్ శిక్షణ కళాశాల పరేడ్ గ్రౌండ్లో జరిగిన భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ –2026 లో వృత్తి నైపుణ్యాల్లో ప్రతిభ కనబరచి పతకాలు సాధించిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.జోనల్ స్థాయిలో కనబరిచిన ప్రతిభనే రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలన్నారు.

**››› పతకాలు సాధించినవారు....**

టాస్కఫోర్స్ ఇన్స్పెక్టర్ వి. ఉదయ్ కుమార్, ఫోరెన్సిక్ సైన్స్, చట్టం & దర్యాప్తు రాత పరీక్షలలో రెండు బంగారు పతకాలు, వేలిముద్రల ప్రాక్టికల్ పరీక్షలో కాంస్యం పతకం సాధించారు.కూసుమంచి ఎస్సై వి. దివ్య, వైద్య–న్యాయ పరిశీలన పరీక్షలో రజిత పతకం, ఫోరెన్సిక్ సైన్స్ రాత పరీక్షలో కాంస్య పతకం సాధించారు.ఏ ఆర్ కానిస్టేబుల్ ఎం. మహేష్, యాక్సెస్ కంట్రోల్ పరీక్షలో కాంస్యం పతకం సాధించారు.ఏ ఆర్ కానిస్టేబుల్ పి.కిరణ్,డాగ్ స్క్వాడ్ పోటీలో కాంస్య పతకం సాధించారు.ఈ డ్యూటీ మీట్లో జోనల్ పరిధిలోని వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు,మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీసులు అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్,ప్రొఫెషన్,ఫొటో,వీడియో గ్రాఫిక్ విభాగాల్లో పోటీ పడ్డారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ ఏరియాలో ఇతర రాష్ట్రాల వ్యక్తులపై ప్రత్యేక తనిఖీలు

- అంతర్రాష్ట్ర నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాం
- ముదిగొండ సీఐ వడ్డేపల్లి మురళీ

**ముదిగొండ జులై 15 (ప్రజా జ్యోతి)** ఖమ్మం జిల్లా పోలీసు కమిషనర్, రూరల్ సబ్ డివిజన్ ఏసీపీ ఆదేశాల మేరకు ముదిగొండ మండలంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో బుధవారం స్థానిక సీఐ వడ్డేపల్లి మురళీ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు, ఉద్యోగులు, అనుమానితుల వివరాలను సేకరించి వారి గుర్తింపు కార్డులను పరిశీలించారు. అంతర్రాష్ట్ర నేరస్థుల కదలికలపై నిఘా ఉంచడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలను నిరోధించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల పూర్తి వివరాలు నమోదు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, ఏఎస్ఐ ఖాలిక్, హెడ్ కానిస్టేబుల్ మదార్ సాహెబ్, పోలీస్ కానిస్టేబుళ్లు శ్రీను, సాయిలు పాల్గొన్నారు.



## మున్సిపల్ బాగోతం ఇలా కూడా ఉంటుందా...?

- డబ్బులు ఇస్తే ఏ పనైనా చేస్తారా
- పైసలిస్తే కావలసిన కాగితం వచ్చినట్లే... సత్తుపల్లి మున్సిపాలిటీ పరిస్థితి

**సత్తుపల్లి జూలై15(ప్రజా జ్యోతి)**ఎవరికైనా ఏ పని కావాలన్నా ,పైసలు ఇస్తే పక్కాగా పనిచేసే పరిస్థితి సత్తుపల్లి మున్సిపాలిటీ ఆదర్శంగా ఉంది. ఇందుకు నిదర్శనంగా పట్టణంలోని రాజీవ్ కాలనీ లో గల 342 ఫ్లాట్ నెంబర్ బుద్ధా జయమ్మ పేరుతో




పట్టా ఉంది, దానిలో ఒకరు ఉంటూ దాని పైనే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం మున్సిపాలిటీలో అప్లై చేసి ఉన్నారు. దానికి కరెంటు మీటర్ కోసమని ఎన్.ఓ.సి ఇచ్చి మీటర్ శాంక్షన్ చేపించిన ఘనత మున్సిపాలిటీకి దక్కింది. ఎన్.ఓ.సి సర్టిఫికెట్ అన్ని తప్పులు గా, స్పెల్లింగ్ మిస్టేక్స్, ఒక ఎగ్జిక్యూటివ్ ఫీల్ చేసినట్లుగా కాకుండా, మిడిమిడి చదువుకున్న వారితో తప్పులుగా రాపించి సర్టిఫికేట్ పొందినారు. అదే సర్టిఫికెట్ తో జీవో నెంబర్ 58 రిజిస్ట్రేషన్ చేపించు కున్నట్లుగా సమాచారం. ఆ ఇంటికి ఇప్పటివరకు నీటి బిల్లు గాని, హౌస్ టాక్స్ గాని కట్టించుకున్న దాఖలాలు లేవు, మున్సిపల్ సిబ్బంది ఏమి చోద్యం చూస్తున్నారు అర్థం కావట్లేదు. పైసలు ఇస్తే అందరూ మనవాళ్లేనా వాళ్ళని పట్టించుకోరా, పై అధికారులైన పట్టించుకోని నిజా నిజాలు నిరూపణలు చేస్తే నష్టపోయిన వారికి లాభం కలిగే అవకాశాలు ఉన్నాయి.

## భక్త రామదాస్ స్వచ్ఛంద సేవా సమితి తరపున బాధితుడికి చేయూత

- అండగా నిలిచిన చైర్మన్ పొట్ల వెంకటప్రసాదరావు



**ముదిగొండ జులై 15 (ప్రజా జ్యోతి )**ముదిగొండ మండలం వల్లభి గ్రామంలోని ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏసు శంకర్ బాబు ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయిపోయింది. ఈ ప్రమాదంలో ఇంట్లో వస్తువులు, దుస్తులు వంట సామాగ్రి, టీవీ ఆహార పదార్థాలు కాలిపోయాయి. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన ఏసు శంకర బాబు కుటుంబానికి వల్లభి భక్త రామదాసు స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో 25000/- నగదును, బియ్యం, వంట సామాగ్రి ని స్వచ్ఛంద సేవా సమితి చైర్మన్ పోట్ల వెంకట ప్రసాద్ రావు అందించారు.ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు ధనమూర్తి బిచ్చాల, కొండా విజయభాస్కర్,ఏనుగుల రమేష్ ఉపసర్పంచ్,ఏనుగుల బాబురావు, ఏనుగుల వెంకటేశ్వర్లు,గురవయ్య, జెట్టి కృష్ణ, నాగారపు పిచ్చయ్య బెల్లంకొండ వెంకన్న, బెల్లంకొండ వీరస్వామి, అల్లిక గోపాలరావు, కానుగు నరేష్, చేకూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్య ను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, జూలై 15 ప్రజాజ్యోతి:**ప్రభుత్వ విద్య ను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ పి.రాంప్రసాద్ లు సూచించారు. మండలం లోని రాయగూడెం లో ప్రీ ప్రైమరీ సెక్షన్ ను బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...విద్య కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే ప్రోత్సాహకాలను పొంది... ప్రయోజకులు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్య ను అందిస్తుందన్నారు. పాఠశాల లను బలోపేతం చేసేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, కాంప్లెక్స్ హెచ్యం నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ. నాగేశ్వరరావు, సర్పంచ్ వేణు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గాదెపాడులో హెల్త్ క్యాంపు కార్యక్రమం

- సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్



**కారేపల్లి, జూలై 15, ప్రజాజ్యోతి:**ఇల్లందు ద గాడ్ మదర్ తెరిసా ఎన్జీవో వారి సహకారంతో బుధవారం సింగరేణి మండల పరిధిలోని గాదెపాడు గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క క్యాంపులో గాదెపాడు ప్రాంత ప్రజలు బ్లడ్ టెస్ట్, షుగర్ టెస్ట్, బిపి చెక్ చేయించడం జరిగింది. ఎవరికైతే టెస్టుల్లో షుగర్ బిపి ఉందని తెలుస్తదో వారికి టాబ్లెట్స్ అందించే విధంగా ఆ ఎన్జీవో వారి తోటి సర్పంచ్ రంజిత్ కుమార్ మాట్లాడి మందులు ఇప్పించడం జరిగింది. ఈ యొక్క క్యాంపు ని గాదెపాడు గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేసినందుకు సర్పంచ్ దాగాడ్ మదర్ తెరిసా ఫౌండేషన్ ఎన్జీవో వారికి అభినందనలు తెలియజేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), తోటకూరి రాంబాబు





**కారేపల్లి, జూలై 15, ప్రజాజ్యోతి:** ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సహకారంతో సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామాల 48 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) కాంగ్రెస్ పార్టీ సింగరేణి మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు చేతుల మీదుగా సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేయడం తన బాధ్యతగా మన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పనిచేస్తున్నాడని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ తాజుద్దీన్, సురేంద్ మనియార్, ఆదర్ల రాములు, ఎండి యాకూబ్ అలీ, ఎస్ కే షఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

- ఏ ఈ ఓ మౌనిక



**ముదిగొండ జులై 15(ప్రజా జ్యోతి )**ముదిగొండ కమలాపురం గ్రామపంచాయతీ వద్ద ఏఈఓ మౌనిక వర్షాధార పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల గురించి అవగాహన కల్పించారు.వరి విస్తీర్ణం తగ్గించి మెరక పంటలైనటువంటి మినుము, కంది,పెసర, బొబ్బర్లు, మిల్లెట్స్ సాగు చేయాలని రైతులకు సూచించారు. ఫార్మ్ పౌండ్స్ నీటి కుంటల తీసుకోవాలని నీటి కుంటలు తీసుకోవడం వల్ల బోర్లు రీఛార్జ్ అయ్యి గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పెరిగి బావులలో నీళ్లు వస్తాయని తెలియజేశారు, ఉపాధి హామీ పథకం కింద ఈ నీటి కుంటలు 100% సబ్సిడీలో ఐదు ఎకరాల లోపు ఉండి ఉపాధి హామీ పని జాబ్ కార్డు ఉన్న రైతులు అర్హులు అని అన్నారు. కమలాపురం సర్పంచ్ అంజయ్య, ఉప సర్పంచ్, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనరసింహ, ఫీల్డ్ అసిస్టెంట్ రామారావు, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బౌద్ధక్షేత్రం కు మరింత గుర్తింపు





**నేలకొండపల్లి, జులై 15 ప్రజా జ్యోతి:**బౌద్ధక్షేత్రం కు మరింత గుర్తింపు వచ్చేలా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బౌద్ధక్షేత్రం ను తహశీల్దార్ పి.రాంప్రసాద్ తో కలిసి పర్యటించారు. నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి దంపతులు, బీఎల్ఎఏ హైద్రాబాద్ చాప్టర్, నల్లగొండ బుద్ధ విహార్ చారిటబుల్ ట్రస్టు, నేలకొండపల్లి గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సోసైటీ వారి ఆధ్వర్యంలో బౌద్ధక్షేత్రం ఆవరణ బయట నూతనంగా ఏర్పాటు చేసిన చేతి పంపు ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో బౌద్ధక్షేత్రం అభివృద్ధి కి ప్రత్యేక అడుగులు త్వరలోనే పడనున్నట్లు తెలిపారు. దేశ, విదేశాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే విధం గా అభివృద్ధి ప్రత్యేక అడుగులు త్వరలోనే పడనున్నట్లు తెలిపారు. దేశ, విదేశాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా అభివృద్ధి ఉండనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, సంస్థ ప్రతినిధులు బసవయ్య, జాఫర్, దుడ్డెల రవికుమార్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## ఎలెక్టోరల్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళని పరిశీలించిన అహమ్మద్ అస్గర్



**ముదిగొండ జులై 15 (ప్రజా జ్యోతి )** న్యూ లక్ష్మీపురం గ్రామం ఎలెక్టోరల్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళని పరిశీలించిన ముదిగొండ మండల ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ భూక్యా ధర్మా నాయక్.ఈ కార్యక్రమం లో ,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ బిఎల్ ఏ మహమ్మద్ అజ్గర్, పంచాయితీ కార్యదర్శి డేగల సురేష్,గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్, కిసాన్ సేల్ మండల ఉపాధ్యక్షులు పోతురాజు పురుషోత్తం యాదవ్,గ్రామ కాంగ్రెస్ నాయకులు బట్టు బసవయ్య,మాజీ వార్డ్ మెంబర్ సయ్యద్ రఫీ,వాగదాని చెన్నారావు,మహమ్మద్ ఫరీద్, గడ్డం బాబు,మల్ల నరసింహారావు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

- ఏఏవై 35 కిలోల బియ్యం రద్దు సరికాదు వ్యకాస

**కారేపల్లి, జూలై 15, ప్రజా జ్యోతి:** నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పేద ప్రజలకు ఉపశమనం కలగడానికి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో చౌక ధర దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ చౌక దుకాణాల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాల్సిన ప్రభుత్వం బియ్యం పంపిణీ తోనే సరిపోతుంది అని అన్నారు. అత్యంత పేదలు నిర్భాగ్యులకు అంత్యోదయ అన్నపూర్ణ (ఏఏవై) కార్డు ల ద్వారా అందించే 35 కిలోల బియ్యం రద్దు చేయడం పేదల కడుపు కొట్టడమే అని అన్నారు. కార్డు కు 35 కిలోలు బియ్యం ఇచ్చేదాన్ని తగ్గించి మనిషికి ఏడు కిలోల ఇవ్వడం అవివేకం అన్నారు. అంత్యోదయ అన్నపూర్ణ రేషన్ కార్డు కొనసాగించాలని, చౌక దుకాణాల ద్వారా 14 నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని డిమాండ్ తో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టే నిరసన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు పాసిని నాగేశ్వరావు, అన్నవరపు కృష్ణ, ముండ్ల ఏకాంబరం కర్కపల్లి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బోధించడం తక్కువ - వేధించటం ఎక్కువ

- విద్యార్థులకు మానసిక ఒత్తిడి లకు గురి చేస్తున్న బోనకల్ పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు శ్రీదేవి
- విద్యార్థులను మానసికంగా ఒత్తిడి పెట్టడమే ఆమె టార్గెట్
- కంచె చేను మేసిన చందంగా ఆమె పని తీరు
- విద్యార్థులపై ఆమె ఒత్తిడితో భయాందోళనలో తల్లిదండ్రులు
- త్వరలో ఆమెపై కలెక్టర్, డీఈవోకు ఫిర్యాదు చేయబోతున్న తల్లిదండ్రులు
- ఈ ఉపాధ్యాయురాలి పై వెంటనే చర్యలు తీసుకోవాలి
- కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు



**బోనకల్, జూలై 15 (ప్రజా జ్యోతి):** పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయురాలు మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటన బోనకల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుంది. వివరాల్లోకి వెళితే... బోనకల్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో హిందీ భాష ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న సిహెచ్ శ్రీదేవి విద్యార్థులను మానసిక ఇబ్బందులకు గురిచేస్తుంది. బుధవారం బోనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సోషల్ ఆడిట్లో భాగంగా పిల్లల తల్లిదండ్రులు ఆక్కడికి వెళ్ళగానే మీ పిల్లలు బాగా చదువుతున్నారు అని పాఠశాలకు అడగటానికి వచ్చారా అంటూ విద్యార్థుల తల్లిదండ్రులను అందరి ముందు కించపరిచే విధంగా మాట్లాడటమే కాకుండా మీ అబ్బాయి చదువులో "0" అంటూ పిల్లల తల్లిదండ్రుల ముందు మాట్లాడడంతో ఆమె ప్రవర్తనపై పిల్లల తల్లిదండ్రులు కన్నీరు పెట్టుకున్నారు. విద్యార్థులకు బోధించడం తక్కువ మానసికంగా ఇబ్బంది పెట్టడమే ఆమె టార్గెట్ అంటూ పిల్లల తల్లిదండ్రులు ఆమెపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నతమైన క్వాలిటీ విద్య అందుతుందనే ఉద్దేశంతో మా బడుగు బలహీన వర్గాలమైన మా పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించగా కంచె చేను మేసిన చందంగా ఆ పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయురాలు సిహెచ్ శ్రీదేవి నిర్వాకం విద్యార్థులకు తీవ్ర మానసిక ఒత్తుడులకు గురిచేస్తుంది. తను సక్రమంగా బోధించకపోగా ఆ నెపాన్ని విద్యార్థులపై మోపి విద్యార్థులు బాగా వెనకబడిన వారని వీరికి సరిగా చదవటం రాదని చులకనగా చూడడమే కాకుండా మీ పిల్లలు బాగా చదువుతున్నారు అని పాఠశాలకు అడగటానికి వచ్చారా అంటూ కించపరిచే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడటం గమనార్హం. ఆమె పనితీరుపై పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే ఇలాంటి ఉపాధ్యాయురాలి వల్ల భయపడుతున్నారు. దీనితో ఆ ఉపాధ్యాయురాలు పై విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు ఆశ్రయించి ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యకు పిల్లల తల్లిదండ్రులు సమాచారం అందించారు. తమ పిల్లలకు ఈ ఉపాధ్యాయురాలి మానసిక ఒత్తిడి వలన ఏమైనా జరిగితే తనే బాధ్యత వహించవలసి ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. వెంటనే ఈ ఉపాధ్యాయురాలిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఈ పాఠశాలలో విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపించే దానికోసం తల్లిదండ్రులు సన్నదమవుతున్నట్లు సమాచారం తెలుస్తుంది. దీనికంతటికి ఈ పాఠశాలలో హిందీ భాషా ఉపాధ్యాయురాలు సిహెచ్ శ్రీదేవి ప్రధాన కారణం అంటూ తల్లిదండ్రులు అంటున్నారు. ఈ ఉపాధ్యాయురాలీ పైన గతంలో కూడా విద్యార్థుల నుండి తల్లిదండ్రులకు అనేకమైన ఫిర్యాదులు వచ్చినప్పటికీ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పైన గౌరవ మర్యాదలతో తమకు విన్నవించుకున్నారే తప్ప ఆమెపై ఎలాంటి ఫిర్యాదులు చేయలేదు. కానీ రోజురోజుకు ఆ ఉపాధ్యాయురాలీ నిర్వాకం విద్యార్థుల పై మానసిక ఒత్తుడులు చేయడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదు. దీనితో ఈ ప్రభుత్వ పాఠశాల పనితీరును పూర్తిగా నాశనం చేయడానికి ఈ ఉపాధ్యాయురాలు కంకణం కట్టుకున్నట్లు తెలుస్తుంది. విద్యార్థులను మానసిక ఒత్తిడి లకు గురిచేస్తున్న ఈ ఉపాధ్యాయురాలిపై త్వరలో జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. వెంటనే ఉన్నత అధికారులు ఎంక్వయిరీ నిర్వహించి సంబంధిత ఉపాధ్యాయురాలీ పైన కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఇక ప్రయాణం సుఖమే

- బట్టి ఇలాకాలో మరో రోడ్డుకి శ్రీకారం
- సీసీ రోడ్డు పనులు ముమ్మరం



**ముదిగొండ జులై 15 (ప్రజా జ్యోతి )**ముదిగొండ మండలం వనవారికి కృష్ణాపురం గ్రామపంచాయతీకి పరిధిలో ఉన్న సాగర్ కాలువ సిసి రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ సీసీ రోడ్డు కేంద్ర ప్రభుత్వ నిధులతో రోడ్డు నిర్మాణం చేపడం జరుగుతుంది. వనం వారి కిష్టాపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ పనులు కొనసాగుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా వర్షాకాల సమయంలో రోడ్డు అంతా బురదగుంటలతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారే పరిస్థితి ఉండేది. కానీ ఈ రోడ్డు పోయడం వలన వనం వారి కృష్ణాపురం,ముత్తారం గ్రామ ప్రజలకు, ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. రైతులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. అంతేకాకుండా ప్రయాణ వ్యయం కలిసి వస్తుంది. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి రోడ్లు ఎన్నోరావాలని, నిర్మాణం చేసుకోవాలని అంటున్నారు.

## చెన్నూరులో మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే రాగమయి పరామర్శ



**కల్లూరు, జులై 15 : ప్రజా జ్యోతి** కల్లూరు మండల పరిధిలోని చె న్నూరు గ్రామంలో ప లువురు మృతుల కు టుంబాలను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ బుధవారం పరామర్శించారు. ఇటీవల మరణించిన చెన్నూరు మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆళ్ల అచ్చయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగా ఢ సానుభూతి తెలిపారు. అలాగే కోడిశాన వెంకటేశ్వర్లు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఉబ్బన మంగమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొనే కుటుంబ సభ్యులను ప రామర్శించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థి స్తూ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే రాగమయి డాక్టర్ మట్టా దయానంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మో హన్ నాయక్, చెన్నూరు గ్రామ ఉపసర్పంచ్ నలజాల కిషోర్, కాంగ్రెస్ నాయకులు కె.వి.ఆర్, గోపాలరావు, మంగపతి కాకర్ల రామకృష్ణ, జమలయ్య, చంటి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, యూత్ కాం గ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, కల్లూరు మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఆశా కార్యకర్త మృతి



**కల్లూరు జూలై 15 ప్రజా జ్యోతి** కల్లూరు మండలంలోని రఘునాథగూడెం గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త జానపాటి శారద (45) కుటుంబ కలహాల నేపథ్యంలో మన స్థాపానికి గురై పారాసెటమాల్ మాత్రలు తీసుకొని అపస్మారక స్థితిలోకి వెళ్లి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం, తన తోటి కోడలు జానపాటి ద్వారక, మరిది జానపాటి భాస్కర రావుతో తలెత్తిన వివాదంలో వారు అసభ్య పదజాలంతో దూషించి దాడి చేశారని మృతురాలి భర్త జానపాటి రామారావు ఫిర్యాదు లో పేర్కొన్నారు. అవమానంగా భావించిన శారద మాత్రలు తీసుకుందని తెలిపారు. ఈ మేరకు జానపాటి ద్వారక జానపాటి భాస్కర రావులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మధిర ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత పరీక్షలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని ఎంపీపీస్ రాజులుదేవరపాడు పాఠశాల లో బుధవారం మధిర హై కేర్ హాస్పిటల్ వారి సహాయ సహాకారల తో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు ఈ క్యాంపు లో పిల్లల డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డి 0 నుండి 12 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది సుమారు 60 మంది చిన్నారులకు వైద్య సేవలు అందించారు .ఈ కార్యక్రమం లో సర్పంచ్ పాశం అనూషరవి, ప్రధానోపాధ్యాయులు మారపాక బాబురావు సీనియర్ ఉపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి, పాధ్యాయులు,గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొని మధిర హైకేర్ హాస్పటల్ యాజమాన్య బాధ్యులు డాక్టర్ జంగా నవీన్ రెడ్డి జంగా ప్రవీణ్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఖమ్మం ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖులు

**మధిర ప్రజా జ్యోతి** మధిర మండలం పరిధిలోని మాటూరుపేట బుధవారం మధిర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి టీ బ్రేక్ నిమిత్తం జిల్లా సీనియర్ నాయకులు మాదాల రామారావు ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా గడిపారు. గ్రామంలోని రాజకీయ, అభివృద్ధి అంశాలపై ఆత్మీయంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో మాటూరుపేట గ్రామ సర్పంచ్ చిలువేరు పూర్ణమ్మబుచ్చిరామయ్య, నాగవరపాడు సర్పంచ్ భీమనబోయిన ఈశ్వరమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు ఎంపీ రఘురామ్ రెడ్డి ని మాదాల కుటుంబం ఘనంగా స్వాగతించింది... మాటూరుపేట గ్రామ అభివృద్ధికి కేంద్రం నుండి పూర్తి సహకారం అందిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దోమందుల చిన్న ముత్తయ్య ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఎస్సీ కాలనీ లో బొడ్డపాటి ఇశ్రాయేలు బుధవారం అనారోగ్యతో మరణించాడు విషయం తెలుసుకున్న దోమందుల చిన్న ముత్తయ్య ట్రస్టు చైర్మన్ దోమందుల సామేలు (తెలుగుదేశం పార్టీ స్టేట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ) నివాళులు అర్పించిట్రస్ట్ తరుపున 5,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు , బంధువులు పాల్గొన్నారు.